క్లుప్తంగా

ఇన్‌చార్జి టీపీఓగా కృష్ణకుమారి

తుర్కయంజాల్: మున్సిపాలిటీ ఇన్‌చార్జి టీపీఓగా కృష్ణకుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గురువారం, శుక్రవారం, శనివారం అందుబాటులో ఉంటానన్నారు. ఆమె దేవరకొండ మున్సిపాలిటీలో పూర్తిస్థాయి విధులు నిర్వహిస్తూ తుర్కయంజాల్ ఇన్‌చార్జిగా కొనసాగనున్నారు. ఇక్కడ అసిస్టెంట్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన శ్రీనివాసులు బదిలీపై జీహెచ్ఎంసీకి వెళ్లిన విషయం తెలిసిందే.

తపాలా పథకాలపై అవగాహన సదస్సు



అవగాహన కార్యక్రమంలో పోస్టల్ అధికారులు, ప్రజలు

తలకొండపల్లి: తపాలా శాఖ అమలు చేస్తున్న బీమా పథకాల గురించి శుక్రవారం మండల కేంద్రంలో పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. పీపీఎఫ్ అకౌంట్స్, సుకన్య సమృద్ధి అకౌంట్స్, పీఎల్ఐ, ఆర్‌పీఎల్, ప్రమాద బీమా పాలసీలు, వాటి నుంచి పొందే లబ్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్యం, పోస్టు మాస్టర్ విష్ణుమూర్తి, శివ, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి శుక్రవారం తమ వంతుగా నాగిళ్ల రమేష్ రూ.10వేల విరాళం అందజేశారు. శిథిలమైన దేవాలయాల మరమ్మతులు, నూతనంగా నిర్మించే వాటికి ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందజేస్తానని రమేష్ తెలిపారు. ఇందులో భాస్కర్, అంజయ్య, రమేష్, ప్రేమ్ కుమార్, రాములు, చంద్రశేఖర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి చేయూత



సిమెంట్ అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన తుప్పరి వెంకటయ్య ఇంటి నిర్మాణానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేయూత నందించింది. ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు శుక్రవారం నిర్మాణానికి కావల్సిన సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, రమేశ్, కృష్ణ, పాండు, బీమన్, అంజి, శ్రీకాంత్, సురేశ్, చందర్, శ్రీశైలం, శ్రీను, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

నియామకం



నియామక పత్రం అందుకుంటున్న పత్యానాయక్

కడ్తాల్: సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల పరిధి చిన్నవేములోని బావితండాకు చెందిన పత్యానాయక్‌ను నియమించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్.. పత్యాకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పత్య మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇందులో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, రాష్ట్ర నాయకులు రఘురాం రాథోడ్, నరేశ్ నాయక్, భీంలాల్ ఉన్నారు.

అదనపు బస్సులు తిప్పాలని వినతి



ఎమ్మెల్యే రంగారెడ్డిని కలిసిన బండలేమూర్ గ్రామస్తులు

మంచాల: ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉదయం పూట అదనపు బస్సులు నడిపించాలని మండల పరిధిలోని బండలేమూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. శుక్రవారం నగరంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారు బండలేమూర్ గ్రామానికి ఇబ్రహీంపట్నం నుంచి ఉదయం, సాయంత్రం అదనపు బస్సులు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీను, యాదయ్య, సత్యం, ఐలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు



యాచారం: గునుగల్ అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్‌డీఓ శ్రీలత తదితరులు



ఇబ్రహీంపట్నం రూరల్: మొక్క నాటుతున్న ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి



కడ్తాల్: మొక్కలు నాటుతున్న నాయకులు, అధికారులు

ముగిసిన స్వచ్ఛదనం–పచ్చదనం

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయిరాంనగర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతరం ఒక ప్రక్రియ మాదిరిగా యువత, విద్యార్థులు, ప్రజలు ముందుకు తీసుకెళ్లితే భవిష్యత్ తరాల వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. చెట్లు ప్రగతి మెట్లని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, వైస్ చైర్ పర్సన్ మంగజగదీశ్వర్, అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కాస్నానాయక్, సెక్షన్ ఆఫీసర్లు నర్సింహ్మా, చంద్రశేఖర్, బీట్ ఆఫీసర్లు మహేందర్, జంగారావు, టెక్నికల్ అసిస్టెంట్ బానూరి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ మోహన్ నాయక్‌లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

ఇబ్రహీంపట్నం రూరల్: మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదిబట్ల పురపాలక సంఘంలో విజయవంతంగా శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా 4వ వార్డు భాష్యం వెంచర్ మంగళ్‌పల్లిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు మౌనిక సుధాకర్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, ఇంజనీర్ వీరాంజనేయులు, మేనేజర్ రమేశ్, ఆర్పీలు, మున్సిపల్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: మొక్కలు నాటే కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి తదితరులు

యాచారంలో

యాచారం: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం వనమహోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని అటవీ భూములు, గ్రామ పంచాయతీ భూముల్లో అధికారులు మొక్కలు నాటారు. ఇంటింటికి తిరిగి డ్రై డే నిర్వహించారు. గునుగల్ గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవంలో డీఆర్‌డీఓ శ్రీలత, అడిషనల్ పీడీ సక్రియనాయక్‌లు పాల్గొన్నారు. అదే విధంగా పలు గ్రామాల్లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీలతలు పాల్గొన్నారు.

'స్వచ్ఛదంగా' భాగస్వాములవ్వండి

ఆమనగల్లు: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమనగల్లు మండల ప్రత్యేక అధికారి సుజాత, వ్యవసాయ శాఖ ఏడీ ఆదిలక్ష్మీలు కోరారు. మండల పరిధి కోనాపూర్, రాంనుంతల గ్రామాల్లో శుక్రవారం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా రాంనుంతల అటవీప్రాంతంలో మొక్కలు నాటారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛదనం కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుసుమమాధురి, వ్యవసాయ అధికారి అరుణకుమారి పాల్గొన్నారు.

పాఠశాలలో..

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇందులో ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, వార్డు అధికారి సంతోష తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే..

కడ్తాల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని నాయకులు, అధికారులు కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రత్యేక అధికారి రామేశ్వరి దేవి, ఎంపీడీఓ సుజాత, ఎపీఎం రాజేశ్వరి, నాయకులు నర్సింహ, బీచ్యానాయక్, లక్ష్మయ్య, వెంకటేశ్, అశోక్, బ్రహ్మచారి, జాహంగీర్ అలీ, జహంగీర్ బాబా, అజ్జర్ అలీ, జవహర్‌లాల్, అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

తలకొండపల్లి: మొక్కలు నాటి పెంచి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మండల ప్రత్యేకాధికారి ముత్యాలు అన్నారు. శుక్రవారం మండల పరిధి వెంకటాపూర్ తండా, తుమ్మలకుంట గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీఓ శ్రీకాంత్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ముత్యాలు మాట్లాడారు. పచ్చదనం తరుగుతున్న తరుణంలో.. ముందు తరాల భవిష్యత్తు కోసం మొక్కలు నాటాలని సూచించారు. డెంగీ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు రాకుండా తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షా కాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్, ఫాగింగ్ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ కృష్ణ, ఈసీ కృష్ణ, టీఏ శ్రీనివాస్, కార్యదర్శి ఆశిష్‌రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలను జయప్రదం చేయండి

కడ్తాల్: ఈ నెల 24నుంచి 27వ తేది వరకు నిర్వహించే బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని పోచమ్మ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. శ్రావణ శుక్రవారంను పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో అమ్మవారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ తేదీలను ప్రకటించారు. 24న కాటమయ్య బోనాలు, 25న కుల దేవతలు బీరప్ప, పెద్దమ్మ, ఈదమ్మ, మైసమ్మ, మడేలు బోనాలు, 26న గ్రామ దేవత పోచమ్మకు, 27న రేణుక ఎల్లమ్మకు బోనాలు ఎత్తనున్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లికి చెందిన శివయ్య(60) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా రాంపూర్‌కు చెందిన హరిమోహన్‌రెడ్డి భార్య ప్రథమ వర్ధంతిలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీబీ సభ్యుడు బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, రేణురెడ్డి, రాజశేఖర్, మట్ట అంజయ్య, హరిమోహన్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థల ఆక్రమణపై ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం: మండలంలోని కర్ణంగూడ గ్రామ చౌరస్తాలోని ఖాళీ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి నిర్మాణానికి గుంతలు తీస్తున్నారని.. దీనిపై విచారణ జరిపి వెంటనే పనులను నిలిపివేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, ఎంపీడీఓ వెంకటమ్మలకు ఆ గ్రామ ఆంజనేయ భజన మండలి, పలువురు గ్రామస్తులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పబ్లిక్ స్థలం అయినందున ఎలాంటి ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇల్లు పీకి పందిరేస్తున్నాయ్

- నగర శివారు గ్రామాల్లో కోతుల బెడద
- పెరుగుతున్న వానర దాడులు
- పట్టించుకోని అధికారులు



అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఓ ఇంటి వద్ద కోతుల గుంపు

అబ్దుల్లాపూర్‌మెట్: నగర శివారుల్లోని గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకు అధికమవుతోంది. గుంపులు, గుంపులుగా వానర సైన్యం ఇళ్లల్లోని చొరబడి పిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. ఇలా కొన్ని నెలలుగా కోతులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సమస్య మరింత జటిలంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అబ్దుల్లాపూర్, లష్కర్‌గూడ, కవాడిపల్లి, తారామతిపేట, గౌరెల్లి గ్రామాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం వానర సైన్యంతో పోరాడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు, సామగ్రిని చిందరవందరగా పడేస్తున్నాయి. కోతుల సమస్యను పరిష్కరించాలని అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

తరచూ దాడులు చేస్తున్నాయి

ఇళ్లల్లోకి చొరబడి పిల్లలు, పెద్దలపై కోతులు తరచూ దాడులు చేస్తూ గాయ పరుస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు. కోతుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడంతో ఇంకా దాడులు ఎక్కువగా జరిగే ప్రమాదాలున్నాయి. ఇప్పటికే చాలా మంది గాయాలపాలైన సంఘటనలున్నాయి.

– శ్రీమన్నారాయణ, బాధితుడు, అబ్దుల్లాపూర్‌మెట్

కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలి

- పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి
- డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి
- ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కడ్తాల్: యువజన కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని.. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలిలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ పట్టణంలోని జాతీయ రహదారిపై జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేకు కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు అనిల్, మండల మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మానయ్య, నాయకులు వస్పుల శ్రీశైలం, ఖాదర్, విజయ్, రాఘవేందర్, కరీం, సురేశ్, రహీం, రాగ్యానాయక్, ఫిరోజ్, అభినవ్‌రెడ్డి, దళపతి, కొండల్‌రెడ్డి, ఇమ్రాన్ బాబా, వినోద్‌కుమార్, మహేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో..

మత్స్యకార సంఘం ప్రొసిడింగ్ అందజేత

యాచారం: మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తులకు మత్స్యకార ప్రాథమిక పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు అయింది. అందుకు సంబంధించి సంఘం ప్రొసిడింగ్ కాపీని శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నర్సింహారావు గ్రామస్తులకు అందజేశారు. ఇందులో గ్రామ సొసైటీ చీఫ్ ప్రమోటర్‌గా తీగల దశరథను నియమించారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ.. మండలంలో చెరువులున్న ప్రతి గ్రామంలో మత్స్యశాఖ సొసైటీలు ఏర్పాటు కావాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా నాయకుడు వెంకటేష్, గ్రామ సొసైటీ సభ్యులు భరత్ కుమార్, యాదయ్య, వెంకటేష్, జంగయ్య, యాదయ్య, రాములు, రమేష్, శ్రీకాంత్, కల్యాణ్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

యాచారం: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయినా సంఘటన మండలంలోని పెద్దతుల్లలో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. పెద్దతుల్ల గ్రామానికి చెందిన జక్కుల బాబు వ్యక్తిగత పనిమీద చింతుల్ల గ్రామానికి వెళ్లి బైక్‌పై తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. అదే క్రమంలో చింతుల్లకు చెందిన రాఘవేందర్ బైక్‌పై పెద్దతుల్లకు వెళ్లి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఇబ్రహీంపట్నంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వీధి కుక్కలను పట్టుకుంటున్నాం

మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్

ఇబ్రహీంపట్నం: ప్రజలకు ఇబ్బందులు కల గకుండా వీధి కుక్కలను పట్టుకుంటున్నామని మునిసిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. శునకాలను పట్టుకునేందుకు ఏడబ్ల్యూఎస్(ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ) స్వతంత్ర సంస్థతో ఒప్పందం కుదిరిందని చెప్పారు. ఆ సంస్థకు చెందిన సిబ్బంది గ్రామ సింహాలను బంధించి స్టెరిలైజేషన్ సర్జరీ చేసి, యాంటి రేబిస్ వాక్సిన్ వేసిన అనంతరం వారం రోజులకు తిరిగి యాథా స్థానంలో వాటిని వదిలి పెడతారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఒక్కో కుక్కకు రూ.1,750 వ్యయం అవుతుందని వెల్లడించారు.

జాతీయ జెండాను ఎగరేయాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లచ్చిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న లచ్చిరెడ్డి

మంచాల: గ్రామాల్లో 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమం తప్పక నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల మండల బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇళ్లపై జాతీయ జెండాలను ఎగుర వేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలను గ్రామాల్లో విజయ వంతం చేయాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేసి ముందుకు తీసుకొని పోవాలని కోరారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు పాండాల జంగయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ దన్నె భాషయ్య, నాయకులు పాండు, రాజు, రమేష్, వెంకటేష్, భిక్షపతి, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కృష్ణ, నర్సింహ, సురేష్, వినోద్, హన్మంత్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఆమనగల్లులో కుమురంభీం విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, మండ్లి రాములు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ఆమనగల్లు: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర చెంచు సంఘం నాయకుడు, మాజీ ఎంపీటీసీ మండ్లి రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమురం భీం విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు స్థానిక పట్టణంలోని విశ్వకర్మ దేవాలయం వద్ద స్వర్ణకారసంఘం అధ్యక్షుడు కాసోజు రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా ఆదివాసీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీబీ సభ్యుడు బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ జంగయ్య, స్వర్ణకారసంఘం నాయకులు గోల్డ్‌రాము, రవికిరణ్, జగదీశ్వరాచారి, వివేకానందచారి, బ్రహ్మం, రామాచారి, మాజీ వైస్ ఎంపీపీ నిట్టె నారాయణ, మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపీడీఓ కుసుమమాధురి, వ్యవసాయ శాఖ ఏడీ ఆదిలక్ష్మి, ఏఓ అరుణకుమారి, నాయకులు విజయ్, మానయ్య, మల్లయ్య, శ్రీను, ఖాదర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల పంచమి

నాగుల పంచమిని పురస్కరించుకుని శుక్రవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తజనం దేవాలయాలు, పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యంగా పాముల పుట్టలు, నాగేంద్రుని ప్రతిమల వద్ద పసుపు, కుంకుమను చల్లారు. పూలుపళ్లు సమర్పించారు. అనంతరం పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఇబ్రహీంపట్నం శ్రీభవాని నాగలింగేశ్వర, త్రిశక్తి, శ్రీ వీరభద్రేశ్వర, లక్ష్మీనృసింహస్వామి ఆలయాల వద్ద కొలువైన నాగేంద్రుడి ప్రతిమలు, పుట్టలు, కడ్తాల్ మైసిగండి ఆలయం, ఆమనగల్లులో పుట్టల వద్ద భక్తులు పూజలు చేశారు. – సాక్షి, నెట్‌వర్క్



ఆమనగల్లు: పూజలో పాల్గొన్న మహిళా భక్తులు



ఇబ్రహీంపట్నం: త్రిశక్తి ఆలయంలోని నాగేంద్రుని రాతి ప్రతిమకు పూజలు చేస్తున్న భక్తులు



కడ్తాల్: మైసిగండి ఆలయంలో నాగదేవతకు పూజలు చేస్తున్న భక్తులు